بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 03.06.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ పిద్దీఖ్ (రజి) కాలములో జరిగిన యమామ యుద్ధములో అనుచరుల గొప్ప త్యాగముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.06.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ అబూబకర్ (రజి) ప్రస్తావన కొనసాగుతుండెను. ఈ క్రమంలో ముసైలమ కజ్జాబ్‌తో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ యుద్ధమును ప్రస్తావించబడుతుండెను. ఈ యుద్ధములో అన్సార్‌ల పతాకము హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ వద్ద వుండగా ముహాజిర్ల (వలసదారుల) పతాకము హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ వద్ద వుండెను. హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ ప్రజలతో ఇట్లనిరి. ఓ ప్రజలారా! గట్టిగా స్థిరంగా వుండండి. శత్రువులపై విరుచుకు పడండి. ముందుకు అడుగు వేయండి. ఇంకా ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! వారిని అల్లాహ్ తఆలా ఓడించేంత వరకు నేను మాట్లాడను లేదా నేను అల్లాహ్ వద్దకు చేరిపోతాను. హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు తఆలా అన్‌హు గురించి వివరములు ఇట్లు గలవు. వీరు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు తఆలా అన్‌హు మారు సోదరులు. ఆరంభములోనే ఇస్లాంను స్వీకరించారు. బదర్‌తో పాటు దాని తర్వాత సంభవించిన యుద్ధములలో వారు పాల్గొన్నారు. మదీనా వలస తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి – హజ్రత్ మఅన్ బిన్ అదీ అన్సారీ రజియల్లాహు తఆలా అన్‌హు మధ్య సోదరభావము కుదిర్చిరి. వీరిద్దరు యమామ యుద్ధములో అమరులైనారు. యమామ యుద్ధములో హజ్రత్ ఖాలిద్ సైన్యమును క్రమబద్ధీకరించినప్పుడు ఒక భాగమునకు హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ సైనికాధికారిగా నయమించబడిరి. ఇలాగే ఈ యుద్ధములో ముహాజిర్ల పతాకము కూడ వారి చేతిలో వుండెను. వారు పతాకము తీసుకొని ముందుకు వెళ్తుండిరి. వారు ఎంతో వీరోచితంగా పోరాడారు. చివరికి అమరులైనారు. కావున పతాకము పడిపోయెను. సాలిమ్ అబీ హుజైఫహ్ రజియల్లాహు తఆలా అన్‌హు పతాకము పట్టుకొనిరి. ఈ యుద్ధములో జైద్ రజియల్లాహు తఆలా అన్‌హు ముసైలమ కజ్జాబ్ కుడి భుజం అయిన రజాల్ బిన్ ఉన్ఫువహ్ నామము గల వీర సైనికుణ్ణి హతమార్చిరి. మర్యమ్ హన్ఫీ నామము గల వ్యక్తి హజ్రత్ జైద్ (రజి)ను హత్య చేసెను. తర్వాత అతడు ఇస్లాం స్వీకరించెను. ఒకసారి అతనితో హజ్రత్ ఉమర్ ఇట్లడిగిరి. నా సోదరుణ్ణి నువ్వే హత్య చేశావా? అతడిట్లు సమాధానమిచ్చెను. ఓ అమీరుల్ ముమినీన్! అల్లాహ్ తఆలా నా చేతుల ద్వారా జైద్ రజియల్లాహు తఆలా అన్‌హును సత్కరించెను. అతని చేతుల ద్వారా నన్ను అవమానించలేదు. అనగా వారు అమరులైనారు. కాని ఇస్లాంను స్వీకరించే అనుగ్రహం నాకు లభించెను. జైద్ రజియల్లాహు తఆలా అన్‌హు అమరులైన విషయము హజ్రత్ ఉమర్ (రజి)కు తెలిసినప్పుడు ఇట్లనిరి. జైద్ రెండు పుణ్యములలో నా కంటే ముందంజ వేశాడు. నా కంటే ముందుగానే

ఇస్లాం స్వీకరించెను. నా కంటే ముందుగానే అమరుడయ్యెను. మాలిక్ బిన్ నువైరహ్‌ను హజ్రత్ ఖాలిద్ హత్య చేసినప్పుడు అతని సోదరుడు ముతమ్మిమ్ బిన్ నువైరహ్ తన సోదరుడు మాలిక్ హత్య గురించి పద్యము వినిపించెను. అతనికి తన సోదరుని పట్ల చాలా ప్రేమ వుండెను. ఒకసారి హజ్రత్ ఉమర్‌ను అతడు కలిసినప్పుడు అతడు తన సోదరుని గురించి శోక పద్యము వినిపించిరి. పద్యము వ్రాయడం నాకు వచ్చినచో నేను కూడ నా సోదరుడైన జైద్ కొరకు పద్యము వ్రాసే వాడిని. బదులుగా ముతమ్మిమ్ ఇట్లు వేడుకొనెను. నా సోదరుడు మీ సోదరుని వలె మృతి చెందినచో అనగా అమరుడైనచో నేనెన్నడు బాధ పడేవాడిని కాదు. బదులుగా హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. నా సోదరుని గురించి ఎంత అద్భుతంగా నువ్వు సంతాపం తెలినావో మరెవ్వరు చెప్పలేదు. హజ్రత్ ఇట్లనేవారు. ఉదయం చల్లటి గాలి వీస్తున్నప్పుడు నాకు జైద్ గుర్తుకు వస్తున్నాడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఏది ఏమైనప్పటికి యుద్ధ ప్రస్తావన కొనసాగుతుంది. ముసైలమ కజ్జాబ్ కూడ స్థిరంగా వుండెను. అవిశ్వాసుల యుద్ధమునకు అతడు కేంద్ర బిందువుగా వుండెను. ముసైలమ హత్యచేయబడనంత వరకు ఈ యుద్ధము ముగియదని హజ్రత్ ఖాలిద్ భావించిరి. అందుకే హజ్రత్ ఖాలిద్ ఒంటరిగా వారి ముందకు వచ్చి ఒక్కొక్కరిని వ్యక్తిగతంగా యుద్ధమునకు రావాలని అరిచిరి. అనంతరం పోటీకి ముందుకు వచ్చిన ప్రతి వ్యక్తిని హజ్రత్ ఖాలిద్ హతమార్చిరి. పోటీకి రావాలని ముసైలమను హజ్రత్ ఖాలిద్ పిలవగా అతడు పారిపోయెను. కావున హజ్రత్ ఖాలిద్ ప్రజలకు ఇట్లు పిలుపునిచ్చిరి. జాగ్రత్త! ఇప్పుడు నిర్లక్ష్యము వహించకండి. ముందుకు వెళ్లండి, ఎవరిని పారిపోనివ్వ కండి. కనుక ముస్లిములు వారిపై దాడికి పాల్పడిరి. గౌరవనీయ అనుచరులు ఈ యుద్ధములో సాటిలేని విధంగా స్థిరత్వము ప్రదర్శించిరి. వరుసగా శత్రువు వైపు దూసుకెళ్లిరి. తుదకు అల్లాహ్ తఆలా శత్రువులపై విజయము నొసంగెను. అవిశ్వాసులు మైదానము నుండి పారిపోయిరి. ముస్లిములు వారిని వెంబడిస్తు వారిని హతమార్చిరి. ఖడ్గములతో వారి మెడలపై కొడుతుండిరి. చివరికి విధిలేక వారు ఒక తోటలో ఆశ్రయము పొందిరి. చుట్టు ప్రహారీ గోడ గల ఇదొక విశాలమైన తోట. ఈ తోట రణ రంగమునకు సమీపములోనే వుండెను. ఇది ముసైలమ కజ్జాబ్ ఆస్తి. ముసైలమ కజ్జాబ్ కూడ తన సహచరులతో కలిసి ఈ తోటలోకి ప్రవేశించెను. వారు తోట ద్వారములు మూసివేసిరి. గౌరవనీయ అనుచరులు నలు వైపుల తోటను చుట్టుముట్టిరి. ఏదో ఒక రకంగా ఈ తోటలోకి ప్రవేశించవలెనని ముస్లిములు మార్గము వెతికిరి. కాని ఇది కోట మాదిరిగా వున్న తోట అయినందున లోపలికి ప్రవేశించుటకు ఎలాంటి మార్గము ముస్లిములకు లభించలేదు. చివరికి హజ్రత్ అనస్ బిన్ మాలిక్ సోదరుడైన హజ్రత్ బరా బిన్ మాలిక్ ఇట్లనిరి. మీరు నన్ను లోపలికి విసిరివేయండి. నేను లోపలికి వెళ్లి తలుపు తెరుస్తాను. కాని తమ గొప్ప స్థాయి గల సహచరుడు వేలాది శత్రువుల మధ్య తమ ప్రాణము కోల్పోవుటను అనుచరులు సమంజసముగా భావించలేదు. ఇలా చేయుటకు వారు నిరాకరించిరి. కాని హజ్రత్ బరా బిన్ మాలిక్ చాలా పట్టుబట్టి నేను మీకు అల్లాహ్ ప్రమాణముతో చెప్తున్నాను. మీరు నన్ను లోపలికి విసిరివేయండని అనిరి. వధిలేక ముస్లిములు వారిని తోట గోడపైకి ఎక్కించిరి. గోడ ఎక్కిన తర్వాత శత్రువుల పెద్ద సంఖ్యను చూసి హజ్రత్ బరా బిన్ మాలిక్ ఒక్క క్షణం ఆగిరి. కాని తర్వాత అల్లాహ్ నామముతో తోట తలుపు ముందట దునికిరి. శత్రువులతో పోరరాడుతు యుద్ధము చేస్తూ తలుపు వైపు దూసుకెళ్లిరి. ఇలా చివరికి వారు తలుపు వద్దకు చేరుకొని తలుపు తెరుచుటలో సఫలమైరి. ముస్లిములు తలుపు తెరుచుకొనుటకు బయట ఎదురు చూస్తుండిరి. తలుపు తెరవగానే తోటలోకి ప్రవేశించి శత్రువులను హతమార్చడం మొదలు పెట్టిరి. ముస్లిముల చేతిలో వేలాది మంది హతమైరి. ముస్లిములు మార్గభ్రష్టులతో పోరాడుతు ముసైలమ కజ్జాబ్ వరకు చేరుకొనిరి. ఉహద్ యుద్ధములో హజ్రత్ హంజను హత్య చేసిన వహ్షీ బిన్ హరబ్ ముసైలమ వైపు దూసుకెళ్లెను. ఏ బర్ఛీతో వారు హజ్రత్ హంజను హత్య చేసితిరో దానినే ముసైలమ పైకి విసిరిరి. అది అతని శరీరమునకు తగిలి బయటికి వెళ్ళెను. త్వరగా అబూదుజానా

ముందుకు వచ్చి అతనిపై ఖడ్గముతో దాడి చేసిరి. తద్వారా అతడు ప్రాణాలు కోల్పోయెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. యమామ యుద్ధ వివరములు మరొక చోట ప్రస్తావించబడెను. అందులో ముస్లిముల వీరత్వము, ధైర్యముల ప్రస్తావన ఇట్లు గలదు. ఇరు పక్షములలో భీకర యుద్ధము జరిగినది. ఎంతగా అనగా ఇరు వైపుల చాలా మంది హతమైనారు, గాయాలపాలైనారు. ముస్లిములలో అందరికంటే ముందుగా మాలిక్ బిన్ ఔస్ అమరులైనారు. పవిత్ర ఖుర్ఆన్ కంఠస్తులు సైతం చాలా మంది అమరులైనారు. ఇరు సైన్యములలో తీవ్రమైన యుద్ధము సంభవించినది. ముస్లిముల సైన్యము ముసైలమ సైన్యములోకి ముసైలమ సైన్యము ముస్లిముల సైన్యములోకి చొరబడెను. సాలిమ్ మౌలా అబూహుజైఫ తమ కాలి పిక్క సగం వరకు బొంద త్రవ్వుకొనిరి. వారి వద్ద వలసదారుల జెండా వుండెను. సాబిత్ సైతం ఇటువంటి బొందను తన కొరకు త్రవ్వుకొనిరి. వారి వద్ద అన్సార్ జెండా వుండెను. అనంతరం వారిద్దరు తమ జెండాలను తమకు హత్తుకొనిరి. తుదకు సాలిమ్ అమరులైరి, అబూహుజైఫ సైతం అమరులైరి. హజ్రత్ అబూహుజైఫ తల సాలిమ్ పాదముల వద్ద పడగా సాలిమ్ రజియల్లాహు అన్హు తల హజ్రత్ అబూహుజైఫ పాదముల వద్ద పడెను. సాలిమ్ అమరులైనప్పుడు కొంత సమయము వరకు జెండా అలాగే పడి వుండెను. అనంతరం బద్రీ అనుచరులైన యజీద్ బిన్ ఖైస్ ముందుకు వచ్చి జెండాను ఎత్తుకునిరి. తర్వాత వారు కూడ అమరులైరి. అనంతరం హకమ్ బిన్ సయీద్ బిన్ ఆస్ ఆ జెండాను ఎత్తుకొనిరి. దాని రక్షణలో పగలంతా పోరాడిరి. చివరికి వారు కూడ అమరులైరి. వహ్షీ ఇట్లు తెలిపిరి. భీకర యుద్ధము జరిగినది. మూడు సార్లు ముస్లిములు వెనక్కి జరిగిరి. నాలుగవ సారి ముస్లిములు తిరిగి దాడి చేయగా వారికి స్థిరత్వము లభించెను. కనుక వారు ఖడ్గముల ముంగిట గట్టిగా నిలబడిరి. అల్లాహ్ తఆలా మాకు తన సహాయము అందించెను. బనీ హనీఫాను అల్లాహ్ తఆలా ఓడించెను. ముసైలమను అల్లాహ్ తఆలా హతమార్చెను. వహ్షీ ఇట్లనిరి. ఆ రోజు నేను నా ఖడ్గముతో బాగా దాడి చేశాను. చివరికి ఆ ఖడ్గము నా చేతి వరకు రక్తముతో నిండి పోయినది. హజ్రత్ ఇబ్నె ఉమర్ ఇట్లు తెలిపిరి. ఒక పర్వతము ఎక్కి ఇట్లు అరుస్తుండగా నేను హజ్రత్ అమ్మార్‌ను చూశాను. ఓ ముస్లిములారా! మీరు స్వర్గము నుండి పారిపోతున్నారా! నేను అమ్మార్ బిన్ యాసిర్‌ను, నా వైపు రండి రండి! కథుకుడు ఇట్లు తెలిపెను. వారి చెవి తెగిపోయి వేలాడుతుండగా నేను చూశాను. అబూ ఖైసమ నజ్జారి ఇట్లు తెలిపిరి. ముస్లిములు యమామ యుద్ధము రోజున చెల్లా చెదురై పోయినప్పుడు నేను ఒక వైపు ప్రక్కకు జరిగితిని, అప్పుడు నేను అబూదుజానాను చూస్తుంటిని. అబూదుజానా మీద బనూ హనీఫా ప్రజలు మూకుమ్మడిగా దాడి చేసిరి, అప్పుడు వారు తమ ముందు నుండి, తమ కుడి, ఎడమ నుండి కూడ ఖడ్గముతో ఎదురు దాడి చేస్తుండిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్ కొరకు కూడ దుఆ చేయాలని నేనిప్పుడు కోరదలచితిని. పరిస్థితులు చాలా వరకు దిగజారుతున్నవి. కనుక ఇటువంటి పరిస్థితులలో వారికి అహ్మదీయుల వైపు కూడ శ్రద్ధ కలుగును. వ్యతిరేకత పెరుగుతుంది. పాత సమాధులను సైతం త్రవ్వడానికి వారు వెనుకాడడం లేదు. అతి దుష్ట స్వభావికులు. అల్లాహ్ తఆలా వీరిని శిక్షించుగాక! ఇలాగే అల్‌జజాయిర్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి. ప్రస్తుతం వారు కూడ కష్టములను ఎదుర్కొంటున్నారు. అఫ్ఘానిస్తాన్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అందరిని కరుణించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావించదలచితిని. తర్వాత వారి జనాజా నమాజ్ కూడ చదివింతును. మొదటి ప్రస్తావన గౌ॥ నసీమ్ మహ్దీ ముబల్లిఘ్ సిల్సిలహ్ గారిది. గత కొద్ది రోజుల క్రితం 69 సం॥ల వయసులో మృతి చెందిరి. اناللهوانااليهراجعون. వీరు 1976 సం॥లో జామిఅ అహ్మదియ్యాలో ప్రవేశించిరి. 83వ సం॥లో ముబల్లిఘ్‌గా స్విట్జర్‌ల్యాండ్‌కు పంపబడిరి. 84వ సం॥లో వీరు నాయిబ్ వకీలుత్తబ్షీర్‌గా నియమించబడిరి. వీరు 1984 సం॥ డిసంబర్‌లో లండన్ వచ్చి ఇక్కడ ప్రైవేట్ కార్యదర్శిగా సేవలందించు అనుగ్రహము పొందిరి. 85 నుండి 2008

సం॥ వరకు ముబల్లిఘ్‌గా తర్వాత ముబల్లిఘ్ ఇంచార్జి కెనడాగా సేవలందించు అనుగ్రహము పొందిరి. ఈ కాలములో కెనడాకు అమీర్‌గా కూడ వుండిరి. 2009 నుండి 2016 సం॥ వరకు ముబల్లిఘ్ ఇంచార్జి అమెరికాగా సేవలందించు అనుగ్రహము పొందిరి. 1986 సం॥లో మిషన్ హౌజ్ బైతుల్ ఇస్లాం కొరకు 24 ఎకరాల భూమి కొనుగోలు చేసిరి. తర్వాత దానిని జనావాసంగా కూడ మార్చిరి. వారి సమయంలో ఇక్కడ కెనడాలో చాలా అహ్మదీయులు వచ్చి స్థిరపడ్డారు. వీరు అటువంటి వారికి చాలా సహాయము చేసిరి. అనేక మంది వారికి రుణపడి వున్నారు. టొరంటూ, కేల్గిరిలో రెండు పెద్ద మస్జిదులు నిర్మించబడినవి. ఇంకా ఇతర జమాఅత్ కేంద్రములు ఏర్పాటైనవి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. వెంకోవర్ మస్జిద్ కూడ వీరి కాలములోనే నిర్మించబడినది. ఎలాగైనా ఈ రెండు పెద్ద మస్జిదులైతే వున్నాయి. 2003 సం॥లో వీరి కాలములోనే జామిఅ అహ్మదియ్యా కెనడా కూడ ఏర్పాటైనది. ఎమ్.టి.ఏ. నార్త్ అమెరికా స్టేషన్ ఏర్పాటులో కూడ వీరు కీలక పాత్ర పోషించారు. వీరి సేవలన్నిటిని అల్లాహ్ తఆలా ఆమోదించుగాక! నసీమ్ మహ్దీ గారికి రాష్ట్ర అత్యుత్తమ పురస్కారమైన ఆర్డర్ ఆఫ్ ఒంటారియో పతకం 2009 సం॥లో లభించినది. ఏదేని ఒక శాఖలో విజయవంతంగా ఉత్తమ సేవలదించినందుకు ఈ పతకం లభిస్తుంది. ఒకసారి వార్షిక సభ సందర్భమున హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్ తమ ప్రసంగములో స్విట్జర్ ల్యాండ్ మిషన్ సేవల కోణంలో నసీమ్ మహ్దీ గారిని ప్రస్తావిస్తు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా వారికి సత్ఫలితమలు అందించుగాక! నాతో సలహా తీసుకున్న తర్వాత ఎనిమిది వేల ఫోల్డర్లను స్విట్జర్‌ల్యాండ్ పర్వతములలో ప్రతి ఇంటికి అందించిరి.

అనంతరం హుజూరె అన్వర్ చిరంజీవి ముహమ్మద్ అహ్మద్ షారిమ్ రబ్వా, గౌ॥ సలీమా ఖమర్ భర్త కీ॥ శే॥ గౌ॥ రషీద్ అహ్మద్ గారల సద్గుణములను ప్రస్తావించి జుమా నమాజ్ తర్వాత వారి జనాజ నమాజ్ చదివించిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

| BOOK POST (PRINTED MATTER) | |
|---|---|
| From, | To, |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |